క్లుప్తంగా

గంగమ్మ తల్లికి పూజలు

చింతకొమ్మదిన్నె : మండలంలోని కొత్తపేట-బుగ్గలేటిపల్లి సమీపంలోని వెలిసిన గంగమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గంగమ్మ తల్లికి పంచామృతాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ విశ్వనాథ రెడ్డి, వి పి సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

దుప్పట్ల పంపిణీ



దివ్యాంగురాలికి దుప్పట్లను పంపిణీ చేస్తున్న సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధరరెడ్డి

పులివెందుల టౌన్ : దివ్యాంగుల హక్కులు కూడా మానవ హక్కులేనని సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి హాజరై మాట్లాడారు. వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథ రెడ్డి, ఆర్‌సీఈఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు వై.సురేంద్రారెడ్డి, ఆర్‌సీడీఎస్ కార్యవర్గ సభ్యులు చప్పిడి కృష్ణారెడ్డి, రెడ్డి యూత్ నాయకులు ప్రదీప్‌రెడ్డి, శివమోహన్‌రెడ్డి, మహేంద్రారెడ్డి, హరీష్‌రెడ్డి, వికలాంగుల నెట్‌వర్క్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్తీక చివరి సోమవారం

లింగాల: కార్తీక మాస చివరి సోమవారం రోజున కొండ కోనల్లో వెలసిన శివాలయాలు కార్తీక దీప కాంతులతో అలరారనున్నాయి. మండలంలోని పార్నపల్లె కోనమల్లేశ్వరస్వామి ఆలయంలో తిరుణాల నిర్వహణకు ఆలయ కమిటీ సర్వం సిద్ధం చేశారు. అదే విధంగా మండలంలోని లింగాల, బోనాల, కర్ణపాపాయపల్లె, వెలిదండ్ల, అక్కులగారిపల్లె, ఇప్పట్ల, అంబకపల్లె, మురారిచింతల, ఎగువపల్లె, కోమన్నూతల తదితర గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయా ఆలయాల కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రజల కష్టాన్ని దోచుకున్న కాంగ్రెస్

వేంపల్లె : అరవై ఏళ్ల పాలనలో అవినీతి, దోపిడీతో దేశ ప్రజల కష్టాన్ని కాంగ్రెస్ పార్టీ దోచుకుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహుతో సంబంధం ఉన్న జార్ఖండ్, ఒడిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో వ్యాపార వర్గాల ఇళ్లపై ఈనెల 6వ తేదీన ఆదాయ పన్ను శాఖ చేసిన దాడులలో ఇప్పటివరకు రూ.250కోట్లకుపైగా స్వాధీనం చేసుకున్నారన్నారు. కాంగ్రెస్‌పార్టీ అవినీతికి అడ్డాగా మారిందని.. అందుకే కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలకే అధికారం పరిమితమైందన్నారు. బీజేపీ నాయకులు రామచంద్రారెడ్డి, సుష్మా, సునీల్‌కుమార్, ప్రసాద్‌రెడ్డి, మహేష్, చరణ్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

వేంపల్లె: స్థానిక మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆ సంస్థ చైర్మన్ చక్రపాణిరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య హైస్కూలు ఆవరణలో గుండె వైద్య శిబిరం నిర్వహించారు. అనంతపురం కిమ్స్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ శ్రీనివాస యాదవ్ బృందం ఆధ్వర్యంలో 300మందికి గుండెకు సంబంధించి వివిధ పరీక్షలు నిర్వహించారు. అందులో 15మందిని గుండె సంబంధిత అనంతపురం కిమ్స్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. మానవత సంస్థ కో.చైర్మన్ కావలి కృష్ణ తేజ, మానవత సంస్థ అధ్యక్షులు చల్లా బాలాజీ, మానవత సంస్థ సభ్యుడు పోతిరెడ్డి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

గుర్తుకొస్తున్నాయి!



సింహాద్రిపురం: గుర్తుకొస్తున్నాయి.. గుర్తుకొస్తున్నాయంటూ తాము చదివిన పాఠశాలలో పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఆనందంగా గడిపారు. మండల కేంద్రమైన సింహాద్రిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1982-83 సంవత్సరంలో చదివిన పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో అపూర్వ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. పూర్వపు విద్యార్థులు శ్రీనివాసులరెడ్డి, బషీర్, వీరారెడ్డిలు ఆర్గనైజర్లుగా వ్యవహరించి స్నేహితులందరూ కలుసుకునేలా చూశారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఒకరికొకరు ముచ్చటించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సత్కరించారు.

చెన్నూరు.. జనహోరు



సామాజిక సాధికార యాత్ర వేదిక వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తున్న జనం

వల్లూరు/కమలాపురం/చెన్నూరు: చెన్నూరు జనసంద్రమైంది. కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సుయాత్రకు వచ్చిన భారీ జనంతో గ్రామంలో జాతర వాతావరణం కనిపించింది. చెన్నూరుకు వెళ్లే దారులన్నీ వైఎస్ఆర్‌సీపీ భారీ ఫ్లెక్సీలతో కళకళలాడాయి. ఎక్కడ చూసినా వైఎస్ఆర్‌సీపీ జెండాలు రెపరెపలాడాయి. ఉత్సాహంగా తరలి వచ్చిన నేతలు, అభిమానులు, కార్యకర్తల జగన్ నినాదాలతో హోరెత్తాయి. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉండగా నిర్మించిన చెన్నూరు- కొండపేట వంతెనపై వేదికను ఏర్పాటు చేయగా, వంతెనకు ఇరువైపులా సాధికార బస్సు యాత్రకు హాజరైన మంత్రులు, వైఎస్ఆర్‌సీపీ నేతలకు ఘనంగా ఆహ్వానం పలుకుతూ వెలసిన భారీ ఫ్లెక్సీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కమలాపురం నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల నుంచి అన్ని వర్గాలకు చెందిన ప్రజలు భారీగా తరలివచ్చారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు, ముఖ్యంగా మహిళలు, యువత స్వచ్ఛందంగా తరలి వచ్చి మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రంలో సామాజిక సాధికారత సాధనకు కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి తాము వెన్నంటి ఉంటామని సంఘీభావం తెలిపారు. సభ ప్రారంభానికి ముందు ప్రభుత్వ పథకాలు, సీఎం జగన్ మోహన్‌రెడ్డి, దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ గురించి వివరిస్తూ వేదికపై పలువురు గాయకులు పాడిన పాటలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపాయి. పలువురు వైఎస్ఆర్‌సీపీ జెండాలను పట్టుకుని పాటలకు చేసిన నృత్యాలు ఉత్సాహంగా సాగాయి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగు నీటి సౌకర్యంతో బాటుగా మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం భోజన వసతి కల్పించారు.

ఇర్కాన్ సర్కిల్‌లో వైఎస్ విగ్రహానికి పూల మాలలు

కడప నుంచి చెన్నూరులోని కొండపేట వంతెన వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్దకు బయలుదేరిన మంత్రులు, వైఎస్ఆర్‌సీపీ నేతలు ఇర్కాన్ సర్కిల్‌లోని దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

నేతలకు నివాళి

వేదిక వద్దకు చేరిన నేతలు మొదట వేదిక ముందు భాగంలో ఏర్పాటు చేసిన డా. బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబూ జగ్జీవన్ రామ్, మౌలానా అబుల్ కలాం అజాద్, సాహూ మహరాజ్ వంటి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వేదికపై చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులు రెడ్డి నేతలకు సాదరంగా ఆహ్వానం పలికారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి. రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి, నియోజకవర్గంలోని ఆరు మండలాల వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్‌లు, ఆరు మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దప్పు వాయిద్యాలతో సభకు వెళుతున్న నాయకులు, కార్యకర్తలు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వేదికపై బెలూన్లు ఎగురవేస్తున్న నాయకులు

నేడు పలు ప్రారంభోత్సవాలు

సింహాద్రిపురం : మండలంలోని లోమడ, అంకాలమ్మగూడూరు, బలపనూరు గ్రామాల్లో సచివాలయాల పరిధిలో రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, లైబ్రరీల సంబంధించిన నూతన భవనాలకు సోమవారం ఉదయం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 6గంటలకు లోమడ గ్రామంలో ప్రారంభించాక అనంతరం అంకాలమ్మ గూడూరు, బలపనూరు గ్రామాలలో ప్రారంభోత్సవాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాలలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



విద్యార్థినుల ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల టౌన్ : ప్రతి ఒక్కరూ ఉన్నత ఉద్యోగాలు పొందే విధంగా ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పులివెందులలోని అంకాలమ్మ పేట సచివాలయ పరిధిలో ఉన్న బాలికల వసతి గృహాన్ని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ సందర్శించి అక్కడ ఉన్న విద్యార్థినులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు హాస్టల్‌లో ఇన్వర్టర్ లేదని చెప్పడంతో స్పందించిన ఆయన ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఉన్నత ఉద్యోగాలు పొందే విధంగా ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని.. అందుకు అవసరమైన యూపీఎస్సీ, నీట్ పుస్తకాలు హాస్టల్‌కు అందిస్తానని హామీ ఇచ్చారు. కౌన్సిలర్ కొండ్రావు, పీఆర్‌ఓ బాల నారాయణ, సూపరింటెండెంట్ ఆనందరావు పాల్గొన్నారు.

ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ చాంద్ బాషా

వేంపల్లె : ప్రజలతో పోలీసులు స్నేహపూర్వకంగా మెలగాలని వేంపల్లె సీఐ ఎస్.కె.చాంద్ బాషా పేర్కొన్నారు. ఎస్పీ సిద్దార్థ కౌశల్ ఆదేశాల మేరకు వేంపల్లె మండలం అలవలపాడు గ్రామంలో శనివారం రాత్రి పోలీసుల పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ చాంద్ బాషా గ్రామంలో ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవిస్తూ భార్యాపిల్లలతో సంతోషంగా జీవించాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామస్తులకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

బిదినంచర్లలో పోలీసుల పల్లె నిద్ర

సింహాద్రిపురం : మండల పరిధిలోని బిదినంచర్ల, దిద్దేకుంట గ్రామాల్లో శనివారం రాత్రి డీఎస్పీ వినోద్ కుమార్, సైబర్ క్రైం సీఐ శ్రీధర్ నాయుడు, ఎస్ఐ రోషన్‌ల ఆధ్వర్యంలో పోలీసుల పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలెవరూ కూడా భూ తగాదాల విషయంలో, గ్రామంలోని రాజకీయ ఆధిపత్యం విషయంలో కానీ ఘర్షణలు పడవద్దని సూచించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏదైనా సమస్య ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



గంగమ్మకు హారతి ఇస్తున్న వేద పండితుడు



విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న పాడా ఓఎస్డీ

లింగాల: లింగాల మండలం లోపట్నూతల గ్రామంలో సుమారు రూ.20లక్షల వ్యయంతో మాలే గంగమ్మ, మారెమ్మ దేవతల నూతన ఆలయాలను నిర్మించారు. ఆయా ఆలయాలలో ఆదివారం దేవతా మూర్తుల విగ్రహాలను వేద పండితుల మంత్రోచ్ఛరణలు, హోమాలు, అభిషేకాలు, అర్చనలు, పూర్ణాహుతి, నవగ్రహ పూజలతో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠింపజేశారు. పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి దేవతా మూర్తుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుణ్య దంపతులచే వేద పండితులు హోమాది కార్యక్రమాలను నిర్వహించి గణపతిపూజ, గోపూజలు నిర్వహించి దేవతామూర్తులకు ప్రాణప్రతిష్ఠ చేశారు. ఆలయాల నిర్వాహకుడు అలవలపాటి నాగభూషణంరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్నా రమేష్ కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్లు జగన్మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, వెంగల్‌రెడ్డి, రాజీవ్‌రెడ్డి, వెంకట శివారెడ్డి, కాటీశ్వర, నాగేషులరెడ్డి, ప్రజలు దేవతామూర్తులను దర్శించుకున్నారు.

మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన

వేంపల్లె : ప్రపంచ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ రామసుబ్బయ్య ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఇడుపులపాయ ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ రామసుబ్బయ్య మాట్లాడుతూ అందరికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం కలగాలని వివరించారు. మానవ హక్కుల ప్రచారంపై విద్యార్థుల పాత్ర చాలా ముఖ్యమని వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మధుసూదన్, ఆఫీసర్స్ అనూపరాజ్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు సంఘీభావం



అయ్యప్ప భక్తుల పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న వైఎస్ మనోహర్‌రెడ్డి తదితరులు

పులివెందుల రూరల్ : శబరిమలైకి పాదయాత్ర చేపట్టి కదిరి నియోజకవర్గం సమీపంలోని మదనపల్లె రోడ్డులో ఉన్న పులివెందులకు చెందిన అయ్యప్ప స్వాములకు ఆదివారం మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి సంఘీభావం తెలిపారు. లింగాల మండలం అంబకపల్లె గ్రామానికి చెందిన బండి శ్రీనివాసులరెడ్డి, చంద్రబాబురెడ్డిలతోపాటు సుమా రు 10మంది అయ్యప్పస్వాములు పులివెందుల నుంచి అయ్యప్పస్వామి శబరిమలైకి పాదయాత్ర చేపట్టారు. 26రోజులపాటు ఈ పాదయాత్ర చేపట్టి శబరిమలైకు చేరుకోనున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులకు మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పూలమాలలు వేసి వారిని సత్కరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు డిష్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట

- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్ (మైలవరం): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మైలవరం మండలంలోని పెద్ద కొమ్మెర్ల గ్రామంలో రూ. 2 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్, అంగన్వాడీ సెంటర్, మినరల్ వాటర్ ప్లాంట్, సీసీ రోడ్లు, నాడు-నేడు పలు అభివృద్ధి పనులు ఎంపీపీ చేరెడ్డి సావిత్రితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడూతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థతో లబ్ధిదారుల గడపకే సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. జగనన్న చేసిన మేలు మరవకుండా మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ రామయ్య, మార్కెట్‌యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, ఎంపీటీసీ నారపురెడ్డి దేవమ్మ సర్పంచ్‌లు పుల్లారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు గుర్విరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ శివ గురివిరెడ్డి, మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, చిన్నయ్యరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. కల్యాణం

కమలాపురం: పట్టణ పరిధిలోని పడమట వీధిలో వెలసిన పురాతన పాతాళ సోమేశ్వరాలయంలో శివ పార్వతుల కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు, శివ మాల గురు స్వాములు, భక్తుల ఆధ్వర్యంలో కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. పట్టణంతో పాటు సమీప ప్రాంతాల నుంచి తరలి వచ్చిన అశేష భక్త జన సందోహం నడుమ వేద పండితుల మంత్రోచ్ఛారణలతో స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మధు సూదన శర్మ, సాయి నిఖిల్ శర్మ కల్యాణ క్రతువును క్రమంగా నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణ ఘట్టాలు చూసి తరించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

వైభవంగా గ్రామోత్సవం.. శివ పార్వతుల కళ్యాణం అనంతరం సాయంత్రం విగ్రహాలకు గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఏర్పాటు చేసి పుర వీధుల గుండా ఊరేగించారు. ఊరేగింపులో స్వామి వారు ఇళ్ల ముంగిటకు వచ్చిన సమయంలో భక్తులు కాయ కర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి



మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి

పులివెందుల రూరల్ : పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 23, 24, 25వ తేదీల్లో పులివెందుల పర్యటన ఉంటుందని.. ఆయన వచ్చేనాటికి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. పాత సొంత మార్కెట్‌లో నూతనంగా నిర్మిస్తున్న కాంప్లెక్స్ దుకాణాలను వారు పరిశీలించారు. వ్యాపారాలు పెట్టుకునే వ్యాపారస్తులు పది రోజులు ముందుగానే దుకాణాలను వారికి అప్పగించాలన్నారు. షాపులు పొందినవారు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించే నాటికి షాపులను సిద్ధం చేసుకోవాలన్నారు. అలాగే నూతనంగా నిర్మించిన ఆర్టీసీ బస్టాండును వారు పరిశీలించారు. బస్టాండ్ నిర్వహణ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బస్టాండులో మొక్కల పెంపకం, శానిటైజ్ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆర్అండ్‌బీ ఈఈ సిద్ధారెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కాంట్రాక్టర్ కోడి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కార్తీక వనభోజనాలు



కార్తీక వనభోజన కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు



కార్తీక వనభోజన కార్యక్రమంలో చిన్నారులతో బలిజ సంఘీయులు

పులివెందుల రూరల్ : బలిజ సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం బ్రాహ్మణపల్లె రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కళ్యాణ మండపంలో పులివెందుల బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు. భవిష్యత్‌లో బలిజల కార్యాచరణ, సంఘం అభివృద్ధి, వనరులు తదితర అంశాలపై చర్చించారు. అలాగే రాజకీయాలకతీతంగా సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని.. భవిష్యత్‌లో సంఘం అభివృద్ధి కోసం నిధులు తదితర వాటిపైన కూడా చర్చించారు. అంతకముందు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామి వారికి అభిషేకాలు, పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చిన్నారులు, మహిళలకు, ఆటల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో అంగడి నాగేంద్ర, సుంకర వీరయ్య, చాట్ల వీరభద్రయ్య, కార్తీక్, చాట్ల రవిశంకర్, శేఖర్, నటరాజ్, మల్లికార్జున, చంద్రశేఖర్, సుధాకర్, ఈశ్వరయ్య, రవికుమార్, విజయ్, చట్టా బిందేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గుండాలయ్య కోనలో కార్తీక వనభోజనం

పులివెందుల రూర్: పులివెందుల మండల పరిధిలోని గుండాలయ్య కోనలో ఆదివారం పులివెందుల మండల యాదవ్ యూత్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యాదవులు పాల్గొన్నారు. అనంతరం గుండాలయ్య కోనలోని శ్రీమల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున యాదవ పెద్దలు, యూత్ పాల్గొన్నారు.